@netifocusnews @focustv
www.netifocusnews.com
http://epaper.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || ఆదివారం 23, జూన్ 2024 || పేజిలు: 04



## గతంలో రూ.2లక్షల రుణమాఫీ చేయలేదు

- సిఎం రేవంత్ రెడ్డిది సాహసోపేత నిర్ణయం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందన

నేటి ఫోకస్ న్యూస్, నల్లగొండ-జూన్22:

**ఏకబిగిన రెండు లక్షల రుణమాఫీ గతంలో** ఎవరు చేయలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వాలు చేసిన రుణమాఫీ వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. రెండు లక్షల రుణమాఫీ దేశంలో ఏ ప్రభుత్వం కూడా అమలు చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మిగతా 2లో..



## రోడ్డుపైనే జనసేనాని ప్రజా దర్బార్

2



## కేంద్ర పన్నుల వాటా సవరించండి

### కేంద్ర ప్రాయోజిత పథకాలపై పున:సమీక్షించాలి

- సర్ చార్జీలు, సెస్‌లపై 10శాతం మించి ఉండొద్దు
- వెనుబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు పెంచాలి
- ఫర్టిలైజర్స్‌పై జీఎస్టీ 18 నుంచి 5 శాతానికి తగ్గించాలి
- నిర్మలా సీతారమన్‌తో సమావేశంలో భట్టి విక్రమార్క ప్రతిపాదనలు..

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-జూన్22:

**విభజన చట్టంలో కేంద్రం** నుంచి విడుదల కావాల్సిన రూ.2200 కోట్లు విడుదల కాలేదని ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. జీఎస్టీ సమావేశంలో పాల్గొన్న భట్టి రాష్ట్రాలకు పన్ను వెసులుబాటు ఇవ్వాలని కోరామన్నారు. మూలధన వ్యయాన్ని పెంచి పథకాలు కొనసాగించాలన్నారు. ఆదాయ పంపిణీలో అసమానతలు పెరిగి పోతున్నాయన్నారు. కేంద్ర పన్నులతో రాష్ట్రాల ఆదాయం తగ్గిందని చెప్పారు. కొన్ని కేంద్ర ప్రాయోజిత పథకాలపై పున:సమీక్షించాలని కోరారు. సర్ చార్జీలు, సెస్‌లపై 10 శాతం మించి ఉండొద్ద న్నారు. స్కిల్ డెవల్ పమెంట్ సెటర్లను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరామని మంత్రి భట్టి అన్నారు.

వెనుబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు పెంచాలన్నారు. తెలంగాణకు మరిన్ని నవోదయ పాఠశాలలు పెంచాలన్నారు. మూసీ డెవలప్ మెంట్ ప్రాజెక్టుకు కేంద్ర సహకారం కోరామన్నారు. ఫర్టిలైజర్స్ పై జీఎస్టీ 18 నుంచి 5 శాతానికి తగ్గించాలని కోరినట్లు చెప్పారు. రాష్ట్ర సమస్యలపై మరోసారి నిర్మలాసీతారామన్ ను కలుస్తామని వెల్లడించారు.

హైదరాబాద్ గ్లోబల్ సిటీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బొగ్గు వేలంపై బీఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని .. వారి వల్లే బొగ్గు వేలం చట్టం వచ్చిందని చెప్పారు. బొగ్గు వేలం ఆపితే ఇల్లందు, సత్తుపల్లి గనులు ఎందుకు పోయాయని ప్రశ్నించారు. సింగరేణికి నష్టం జరిగేలా తమ సొంత వారికీ గనులు వచ్చేలా బీఆర్ఎస్ అధిష్ఠానం వ్యవహరిం మిగతా 2లో..





## వీధికుక్కల బీభత్సం

- చిత్రపురి కాలనీలో మహిళపై 15 వీధికుక్కల దాడి
- ప్రాణాలతో బయటపడ్డ మహిళ

వివరాలు 02లో..



## ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్

- పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు వర్తింపు..
- రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం..
- త్వరలో ఉత్తర్వులు

వివరాలు 02లో..



## కళ్లకు గంతలతో జూడాల నిరసన

- పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

వివరాలు 03లో..

## హెల్త్ టూరిజం హబ్‌గా తెలంగాణ

- శంషాబాద్ సమీపంలో సకల వసతులో మెడికల్ హబ్
- బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సేవలకు ప్రశంసలు
- 24వ వార్షికోత్సవంలో పాల్గొన్న సిఎం రేవంత్ రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్22:

**తెలంగాణను మెడికల్ టూరిజం** హబ్‌గా ఏర్పాటు చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇక్కడ అత్యంత అధునాతన ఆస్పత్రులు ఉన్నాయని, వాటిని కనెక్ట్ చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం మెడికల్ టూరిజం ప్రతిపాదన ఉందన్నారు. సీఎం హోదాలో తాను నిత్యం 18 గంటలు పనిచేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బసవ తారకం క్యాన్సర్ హాస్పిటల్ 24వ వార్షికోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆలోచనను కుటుంబ సభ్యులు కార్యరూపంలో పెట్టారని చెప్పారు. క్యాన్సర్ ను అరికట్టాలనేది గొప్ప ఆలోచన అన్నారు. భవిష్యత్ లోనూ బసవతారకంకు తోడుంటామని చెప్పారు. ఆస్పత్రి విస్తరణకు సహకరిస్తామని చెప్పారు. నిత్యం ఎంతో మందికి ఆస్పత్రి సేవలందిస్తుందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు పక్కన మిగతా 2లో..





## కుప్పకూలిన వంతెన.. తప్పిన ప్రమాదం

- బీహార్‌లో ఘటన

నేటి ఫోకస్ న్యూస్, పట్నా-జూన్22:

కొన్నేళ్లుగా వాడుకలో ఉన్న ఓ వంతెన ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటన బిహార్‌లో శనివారం చోటుచేసుకుంది. అయితే, ఇందులో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ వారంలో ఇది రెండో ఘటన కావడం గమనార్హం. బిహార్‌లోని సివాన్ జిల్లాలోని గండక్ కాలువపై ఉన్న వంతెన మహారాజ్‌గంజ్ జిల్లాలోని పటేధి మిగతా 2లో..

వివరాలు 03లో..



## పతాకస్థాయికి కక్షసాధింపు

- తాడేపల్లిలో నిర్మాణంలో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయం పొక్లెయిన్‌లు, బుల్‌డోజర్లతో కూల్చివేసిన సీఆర్‌డీఏ అధికారులు
- హైకోర్టును ఆశ్రయించిన సమాచారాన్ని సీఆర్‌డీఏ కమిషనర్‌కు తెలియజేసినా పట్టించుకోని వైనం..

2

## తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీస్తున్న కాంగ్రెస్



- బొగ్గు గనుల వేలంలో పాల్గొనడమే నిదర్శనం
- కాంగ్రెస్, బీజేపీలు తోడు దొంగలు: కేటీఆర్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్22:

**కాంగ్రెస్, బిజెపిలు తోడుదొంగలని,** సీఎం రేవంత్ రెడ్డిపై, ఆయన చెబుతున్న అబద్దాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి గద్దెపై రేవంత్ ఎక్కిన తర్వాత కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టుపెడుతున్న తీరు ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడు గమనిస్తున్నారని చెప్పారు. రేవంత్, ఆయన ప్రభుత్వం చేస్తున్న అబద్దాల ప్రచారం చూసి జోసెఫ్ గోబెల్స్ కూడా తన సమాధిలోనే తలదించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 60 ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని పోరాటం చేసి తెలంగాణ సాధించుకున్న పార్టీ తమదన్నారు. మంరోవైపు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వినకుండా మిగతా 2లో..

# కళ్లకు గంతలతో జూడాల నిరసన

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్22:

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కళ్లకు గంతలు కట్టుకొని నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా జూనియర్ డాక్టర్ల సంఘం అధ్యక్షుడు దీపాంకర్ మాట్లాడుతూ.. 'అధికారుల చుట్టూ తిరగకుండా ప్రతి నెలా నిర్దిష్టమైన తేదీకి స్టైఫండ్ ఇవ్వాలని ఎప్పటి నుంచో కోరుతున్నాం. కానీ, ప్రభుత్వాలు పట్టించుకో వడం లేదు. ఉస్మానియా ఆసుపత్రి భవనం మూసి వేసి నాలుగేళ్లు అయ్యిం ది. పక్కనే ఉన్న మరో భవనంలోకి ఆసుపత్రి మార్చారు. విపరీతమైన రద్దీ కారణంగా ఇన్‌ఫెక్షన్ల శాతం పెరుగుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా డిమాండ్లపై లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కోరారు.

# కుప్పకూలిన వంతెన..

(మొదటి పేజీ తరువాయి..)

బజార్ మార్కెట్‌ను, దర్భంగాలోని రామ్‌గఢ్ పంచాయతీతో కలుపుతోంది. ఈ వంతెనపై నుంచి ప్రతిరోజూ వందల మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కాగా శనివారం ఉదయం ఇది భారీ శబ్దంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ వంతెన దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించిందని, దీని నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్లే కూలిపోయిందని, అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వంతెన కుప్పకూలడంతో గండక్ కాలువ మీదుగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో స్థానికులు పొరుగు గ్రామాలకు వెళ్లడానికి చాలా దూరం ప్రయాణించాల్సి వస్తుందని వాపోయారు. బిహార్‌లోని అరారియా జిల్లాలో బక్రా నదిపై రూ.కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన ఓ వంతెన ప్రారంభానికి ముందే కుప్పకూలింది. వారం రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలో రెండు వంతెనలు కూలిపోవడంపై ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# వీధికుక్కల బీభత్సం..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్22:

నగరంలో మరోమారు వీధికుక్కలు దాడికి దిగాయి. వీధి కుక్కల గుంపు నడుచుకుంటూ వెళ్తోన్న ఓ మహిళపై దాడికి దిగిన ఘటన స్థానికులను భయాందోళనకు గురి చేసింది. వాటి దాడి నుంచి ఆ మహిళ అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడింది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిత్రపురి కాలనీలో ఈ ఘటన జరిగింది. చిత్రపురి కాలనీలో నడుచుకుంటూ వెళ్తోన్న మహిళపై వీధికుక్కలు దాడికి యత్నించాయి. చుట్టుముట్టిన వీధి శునకాల బారి నుంచి తప్పించుకునేందుకు ఆ మహిళ గట్టిగా కేకలు వేసింది. వాటి నుంచి తప్పించుకునే క్రమంలో కిందపడిపోయినా.. కుక్కలను అదిలించే ప్రయత్నం చేసింది. ఇంతలో ఓ ద్విచక్రవాహనదారుడు, కారు రావడంతో కుక్కలు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. ఈ దృశ్యాలన్నీ సమీపంలోని సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. బాధిత మహిళ భర్త ఈ దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి.. ఊర కుక్కలకు ఇంటి బయట అన్నం పెట్టొద్దని విజ్ఞప్తి చేశారు. 'ఇంటి ముందు కుక్కలకు అన్నం పెడితే నా భార్యకు ఎదురైన పరిస్థితే మీకు కూడా రావొచ్చు' అంటూ పోస్టు చేసిన వీడియో వైరల్‌గా మారింది.

# ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:

రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటికీ ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సకాలంలో నిధులు విడుదలవక సర్కారీ బడులు, కళాశాలలు కరెంటు బిల్లులు చెల్లించేందుకు ఇబ్బందులు పడుతుండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ఇంధన శాఖ త్వరలో ఉత్తర్వులు జారీ చేయనుంది. సర్కారీ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా కోసం రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు ప్రత్యేక ఆన్‌లైన్ వెబ్ పోర్టల్‌ను రూపొందించనున్నాయి. విద్యాసంస్థలు ఏ శాఖ పరిధిలోకి వస్తే ఆ శాఖ విభాగాధిపతి (హెచ్‌ఓడీ)కి ఆ పోర్టల్‌ను లాగిన్ చేసే సదుపాయం కల్పిస్తాయి. తమ శాఖ పరిధిలోని విద్యాసంస్థల వివరాలను వెబ్ పోర్టల్‌లో చేర్చడం/తొలగించడం/సవరణలు (యాడ్/డిలీట్/ఎడిట్) చేయడానికి అవకాశం ఉంటుంది. అవసరాన్నిబట్టి ఆయా విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని లేదా నిలిపివేయాలని కోరే వెసులుబాటును హెచ్‌ఓడీలు పొందనున్నారు. విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా చేసినా ప్రతినెలా క్రమం తప్పకుండా మీటర్ రీడింగ్ తీసి ఇన్‌చార్జి అధికారికి బిల్లులు జారీ చేస్తారు. ఇన్‌చార్జి అధికారులకు బిల్లులు జారీ చేస్తే ఉచిత విద్యుత్ దుర్వినియోగం కాకుండా అరికట్టేందుకు వారు చర్యలు తీసుకొనే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్ని యూనిట్ల విద్యుత్ వాడారు? ఎంత బిల్లు వచ్చిందనే వివరాలు అందులో ఉండనున్నాయి. అయితే ఆ బిల్లులను సదరు పాఠశాల /కళాశాల/విద్యాసంస్థ చెల్లించాల్సిన అవసరముండదు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు సంబంధించిన బిల్లులను సంబంధిత విభాగాధిపతులు తమ శాఖ బడ్జెట్ నిధుల నుంచి ప్రతి నెలా డిస్కంలకు చెల్లించనున్నాయి.

# పతాకస్థాయికి కక్షసాధింపు

నేటి ఫోకస్ న్యూస్, గుంటూరు/మంగళగిరి:

తెలుగుదేశం ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన పది రోజుల్లోనే కక్ష సాధింపు చర్యలకు దిగింది. గుంటూరు జిల్లా తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ నిర్మిస్తున్న పార్టీ కార్యాలయాన్ని శనివారం తెల్లవారుజామున పొక్లయిన్లు, బుల్‌డోజర్లతో కూల్చి వేసింది. దీనిపై శుక్రవారం హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, వాటిని ధిక్కరించి పార్టీ కార్యాలయాన్ని కూల్చేయడం చర్చనీయాంశంగా మారింది. పార్టీ కార్యాలయ నిర్మాణంపై ప్రొసీజర్ ప్రకారం వ్యవహరించాలని కోర్టు చెప్పింది. దీని ప్రకారం మరో రెండుసార్లు నోటీసులు ఇవ్వాల్సి ఉండగా, కోర్టు ప్రొసీడింగ్ అందలేదంటూ కూల్చి వేయడం ప్రభుత్వ కక్ష సాధింపుకు నిదర్శనం. నిర్మాణంలో ఉన్న పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం సాయంత్రం నుంచే పొక్లయిన్లు, బుల్‌డోజర్లతో మోహరించారు. భవనం కూల్చివేతకు బందోబస్తు కావాలని పోలీసులను కోరగా, అసెంబ్లీ విధుల్లో ఉన్నందున తమ వద్ద తగిన సిబ్బంది లేరని వారు సమాధానం ఇచ్చారు. అయితే ఎట్టి పరిస్థితుల్లో శనివారం ఉదయానికి పార్టీ కార్యాలయాన్ని కూల్చి వేయాలని సీఎంఓ నుంచి ఒత్తిడి రావడంతో శనివారం ఉదయం ఐదున్నర గంటలకు ప్రారంభించి ఏడున్నర గంటలలోపు పార్టీ కార్యాలయాన్ని కూల్చివేశారు. సీఆర్‌డీఏ అధికారులు, మున్సిపల్ అధికారులు కూల్చివేతను పర్యవేక్షించారు.

# కేంద్రం పన్నుల వాటా సవరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

చిందని ధ్వజమెత్తారు. అంతర్గత వనరులు సమీకరించుకుని తాము రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ప్రీ బి÷-జెడెట్,జీఎస్టీ కౌన్సిల్ సమావేశం శనివారం ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ... కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కొంత వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా నిధులు ఉపయోగించుకునే అవకాశం ఇవ్వాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సమాజంలో అసమానతలు తగ్గించేందుకు సమ్మిళిత అభివృద్ధి చేయాలని కోరారు. సెస్, సర్ ఛార్జ్ పన్నులు పది శాతం మించకుండా చేయాలన్నారు. రాష్ట్రాల నికర రుణపరిమితి సీలింగ్ ముందుగానే చెపితే దానికి అనుగుణంగా బ్జడెట్ పెట్టుకుంటామని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు ఉండాలని కోరారు. కేంద్ర ప్రాయోజిత పథకాల కింద గత ఏడాది తెలంగాణకు 1.4 శాతమే నిధులు వచ్చాయని తెలిపారు. ఉపాధి హామీ నిధులు ఆస్తుల సృష్టి పనులకు వినియోగించేలా అనుమతులు ఇవ్వాలని కోరారు. మూసి రివర్ ఫ్రంట్‌కు నిధులు కేటాయించాలని కోరామని భట్టి విక్రమార్క అన్నారు.

# గతంలో రూ.2లక్షల రుణమాఫీ చేయలేదు

(మొదటి పేజీ తరువాయి..)

జరిగింది. ఈ సమావేశానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజర్యారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ నిర్ణయం తీసుకున్న సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు సంబంధించిన ఏ విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం రాజీపడదని, రైతు భరోసా ఏ విధంగా చేయానే దానిపై ప్రభుత్వం కమిటీ వేసిందన్నారు. రెండు లక్షల రుణమాఫీ అందుకుంటున్న రైతులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా.. జిల్లాలో ఏ గ్రామంలో కూడా మిషన్ భగీరథ పథకం అందడం లేదని, ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులతో సమీక్ష నిర్వహించి పూర్తిస్థాయిలో తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# అనర్హులుంటే కార్డు వాపస్ చేయాలి

**- అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**- మంత్రి పొంగులేటి స్పష్టీకరణ**

నేటి ఫోకస్ న్యూస్, ఖమ్మం-జూన్22:

అక్రమంగా, అర్హత లేకున్నా రేషన్ కార్డ్ కలిగివుంటే సరెండర్ చేయాలని రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. అనర్హులు కార్డుఉల పొందితే అర్హులకు ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. అనర్హులైన వారు తప్పుకుంటే మంచిదన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా ప్రభుత్వం ధనుకులకి కాదు బీదవారి ప్రభుత్వమని, ప్రజలకి అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. ఎవరైనా అధికారులు ఎక్కువ చేస్తే నా పాలనలో ట్రాన్స్ఫర్లు ఉండవు డైరెక్ట్గా రిమూవ్ చేయడమేనని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలకి ఎంత బాధ ఉంటే మీ మీద కంప్లైంట్ చేస్తారు అది అర్థం చేసుకోవాల్సిన బాధ్యత అధికారులదే అని ఆయన అన్నారు. ప్రజాసమస్యలు పట్టించుకోలేని వారిని ప్రభుత్వ ఉపేక్షించబోదని హెచ్చరించారు.

# హెల్త్ టూరిజం హబ్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి..)

భూమి తీసుకుని మెడికల్ హబ్‌గా పెద్ద ఆస్పత్రులు కట్టిస్తామని తెలిపారు. హైదరాబాద్ కు వస్తే జబ్బు నయమౌతుందనేలా చేస్తామని అన్నారు. అభివృద్ధి సంక్షేమంలో తెలుగు రాష్ట్రాలు పోటి పడుతాయని తెలిపారు. 24వ వార్షికోత్సవానికి బాలకృష్ణ ఆహ్వానించారని 30 వ వార్షికోత్సవానికి కూడా తానే వస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బసవతారకం ఆసుపత్రి లక్షలాది మందికి సేవలందిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిస్వార్థంగా పేదలకు సేవలందించేందుకు ఆసుపత్రిని నిర్మించారని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో అభివృద్ధిలో పోటీపడే అవకాశం నాకు వచ్చింది. ఆయన 18 గంటలు పనిచేసి.. నేను 12 గంటలు పని చేస్తే సరిపోదు. తెలంగాణ రాష్ట్ర నేతలు, అధికారులు కూడా 18 గంటలు పని చేయాల్సిందే. అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాలు పోటీ పడాలి.. ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని చూస్తున్నాం అని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి తెలిపారు. అన్ని రకాల వైద్యసేవలు అందించేందుకు హెల్త్ టూరిజం హబ్ ఉంటుందన్నారు. అందులో బసవతారకం ఆసుపత్రికి తప్పకుండా స్థానం ఉంటుంది. వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచంలోని ఎవరైనా హైదరాబాద్‌కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ ఆలోచనలో ఏర్పాటైన ఈ ఆసుపత్రి 24 ఏళ్లుగా కోట్లాది మందికి సేవ చేయడం ఆనందదాయకమని రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించేందుకు చంద్రబాబు నాయుడు ఆసుపత్రిని పూర్తి చేసి పేదలకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. నిరుపేదలకు వైద్యసేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేయడం చూసి స్వర్గం నుంచి మనల్ని ఆశీర్వదిస్తానన్నారు. నిరుపేదలకు క్యాన్సర్ వ్యాధిని నయం చేసేందుకు వైద్యరంగంలో విశేష కృషి చేసిన ఎన్టీఆర్ బసవతారం ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి సహకారం అందించాలన్నా మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆసుపత్రి ఛైర్మన్ బాలకృష్ణ హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబు నాయుడుతో పోటీపడే అవకాశం వచ్చిందన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలుగు రాష్ట్రాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలన్నారు. ఎన్టీఆర్‌కు రాజకీయాలు, సంక్షేమం వారసత్వంగా వచ్చాయి.

రెండు కిలోల బియ్యంతో బసవతారకం ఆస్పత్రిని నిర్మించి పేదలకు అండగా నిలిచారని ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ మొదటి తరం అయితే, రెండో తరం చంద్రబాబు, బాలకృష్ణ అని, మూడో తరం లోకేష్, భరత్ అని రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ మూడో తరం కూడా దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తు న్నట్లు తెలిపారు. నందమూరి తారక రామారావు భార్య, బాలకృష్ణ తల్లి బసవతారకం క్యాన్సర్‌తో మరణించారు. ఆ సమయంలో క్యాన్సర్ చికిత్స అందుబాటులో లేదు. దీంతో కేన్సర్ బారిన పడిన పేదలు వైద్యం చేయించుకోలేకపోతున్నారు. అందుకే పేదలకు వైద్య సహాయం అందించేందుకు ఎన్టీఆర్ ఈ బసవతారకం ఆసుపత్రిని ప్రారంభించారు. డొనేషన్‌తో నడిచే ఈ ఆసుపత్రిలో పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందుతుంది. అందుకే అన్ని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి క్యాన్సర్ రోగులు వచ్చి చికిత్స పొందుతున్నారు. క్యాన్సర్ మహమ్మారి ప్రజలను పట్టి పీడిస్తోందని బసవతారకం ఆసుపత్రి ఛైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆసుపత్రి సేవల విస్తరణ కోసం సీఎం రేవంత్‌రెడ్డి సహకారం కోరగానే అంగీకరించారని చెప్పారు. దాతల సహకారంతో ఆసుపత్రి ఈ స్థాయికి చేరుకుందని తెలిపారు. సేవలను మరింత విస్తరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, డా.నోరి దత్తాత్రేయుడు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీస్తున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి..)

వాటిని క్రూరంగా అణిచి, వేల మందిని చంపిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తమ ప్రభుత్వం తెలంగాణలోని బొగ్గు గనుల అమ్మకాన్ని ఎల్లప్పుడూ వ్యతిరేకించిందన్నారు. అందుకే ప్రభుత్వం ఏ రోజూ వేలంలో పాల్గొనలేదని చెప్పారు. కానీ నేడు కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుగా వేలంలో పాల్గొని తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ కొడుతుందని తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో తెలంగాణ బొగ్గు గనులను వేలం వేసిందని, కానీ బీఆర్ఎస్ వ్యతిరేకించడంతో ఇప్పటిదాకా అక్కడ నుంచి ఒక ట్టటెడు బొగ్గు కూడా ఆ కంపెనీలు ఎత్తలేదని తెలిపారు. వేలంలో గనులను దక్కించుకున్న రెండు కంపెనీలు కేవలం బీఆర్ఎస్ పార్టీ సింగరేణి ప్రయోజనాల కోసం నిలబడడంతోనే మైనింగ్ ప్రారంభించలేదన్నారు. కేంద్రంలోని బీజేపీ.. గనులను కేటాయించినా, కేవలం రాష్ట్ర ప్రభుత్వ కఠిన వైఖరి, నిబద్ధత వల్లనే ఆ కంపెనీలు సింగరేణి బొగ్గును తవ్వలేకపోయాయని చెప్పారు. ఆ పూర్తి క్రెడిట్ బీఆర్ఎస్‌కు దక్కుతుందన్నారు. కానీ రేవంత్ పేర్కొన్న ఆ రెండు కంపెనీలు మహారాష్ట్రలో కాంగ్రెస్, శివసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టాక్లి, జెన, బెల్లోర గనులను దక్కించుకున్న విషయం మర్చిపోవద్దని హితవు పలికారు.

తెలంగాణ ప్రజల హక్కులను, ఆస్తులను, వనరులను తాకట్టు పెట్టడంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే నదీ జలాల వాటాను వదులుకున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలు తెలుసుకున్నారని చెప్పారు. తాజాగా బీజేపీకి అందిస్తున్న సహకారంతో సింగరేణి సంస్థను ప్రైవేటుపరం చేయాలన్న కుట్ర అందరికీ తెలిసిపోయిందని వెల్లడించారు. గనుల వేలంలో పాల్గొన్న మిమ్మల్ని, మీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని తెలంగాణ చరిత్ర క్షమించదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రానికి మీరు, మీ జాతీయ పార్టీలు చేస్తున్న ద్రోహానికి ప్రజలు సరైన సమయంలో ప్రజలు బలమైన గుణపాఠం చెప్తారని కేటీఆర్ అన్నారు.

# పేపర్ లీకేజీలకు ఇక కఠిన చర్యలు

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-జూన్22:

దేశంలో వరుస పేపర్ లీకులతో సతమవుతున్న కేంద్రం ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ మొదలుపెట్టింది. పేపరు లీకేజీలకు కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకుగాను యుద్ధప్రాతిపదికన 'ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్(ప్రివెన్షన్ ఆఫ్ అన్ ఫెయిర్ మీన్స్)యాక్ట్-2024ను అమల్లోకి తీసుకొచ్చింది. ఇది జూన్ 21 నుంచి అమల్లోకి వచ్చినట్లు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంబంధించి న్యాయశాఖ నిబంధనలు రూపొందిస్తోందని, త్వరలో నోటిఫై చేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఆ వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోపే కేంద్ర సిబ్బంది, వ్యవహారాలశాఖ ఈ చట్టాన్ని అమల్లోకి తెస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం ఎవరైనా చట్టవిరుద్ధంగా పరీక్ష పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్ చేసినా, పరీక్ష రాసే వారికి అనుచితంగా సాయం చేసినా, కంప్యూటర్ నెట్‌వర్క్‌ను ట్యాంపరింగ్ చేసినా, నకిలీ పరీక్షలు నిర్వహించినా, నకిలీ ప్రవేశపరీక్ష కార్డులు జారీ చేసినా నేరంగా పరిగణిస్తారు. పేపరు లీక్ చేసేవాళ్లకు 5 నుంచి 10 సంవత్సరాల వరకు జైలుశిక్షతోపాటు రూ.కోటి వరకు జరిమానా విధించే వెసుబాటు ఉంది. ఇందులో భాగస్వాములు వ్యవస్థీకృత నేరానికి పాల్పడినట్లు రుజువైతే.. వారి ఆస్తులనూ జప్తు చేస్తారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునూ వారినుంచే వసూలు చేస్తారు. ఈ కొత్త చట్టం ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లు తెరిచినా గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. యూపీఎస్సీ, ఎస్-ఎస్సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్, ఎన్‌డీఏ తదితర పోటీ పరీక్షలతో పాటు నీట్, జేఈఈ, సీయూఈటీ వంటి ఎంట్రన్స్ టెస్టులకు సైతం చట్టం వర్తించనుంది. పేపర్ లీక్ కేసుల్లో దోషులుగా తేలే వారికి కనీసం మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష పడుతుంది. అయితే పేపర్ లీక్ వ్యవహారాల్లో వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిన వారికి ఐదు నుంచి పదేళ్ల జైలుశిక్ష విధించాలని బిల్లులో పెట్టారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునంతా సంస్థ నుంచి రికవర్ చేయాలనే ప్రతిపాదనను కూడా ఈ బిల్లులో పొందుపరిచారు.



# రోడ్డుపైనే జనసేనాని ప్రజా దర్బార్

- ప్రజల వినతులకు తక్షణ పరిష్కారం
- అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆదేశాలు
- డిప్యూటి సిఎం పవన్ చొరవతో ప్రజల ఆనందం

నేటి ఫోకస్ న్యూస్, గుంటూరు-జూన్22:

గుంటూరు జిల్లా మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయం వద్ద రోడ్డుపైనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజాదర్బార్ నిర్వహించారు. తాజాగా ఉప ముఖ్యమంత్రి గా పవన్ కల్యాణ్ బాధ్యతలు చేపట్టడం అటు అసెంబ్లీ సమావేశాల్లోనూ ఆయన పాల్గొనడంతో సమస్యలు చెప్పుకునేందుకు ప్రజలు జనసేన కార్యాలయానికి బారులు తీరుతున్నారు. జనసేన కార్యాలయానికి అప్పుడే వచ్చిన డిప్యూటీ సీఎం.. కారు నుంచి దిగి రోడ్డుపైనే కుర్చీలు వేయించి వారితో మాట్లాడారు. సమస్యలు విన్న పవన్ కల్యాణ్.. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అర్జీదారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బాధితులు తమ సమస్యలు చెప్పుకొని వాటిని తీర్చాలని కోరగా.. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కొన్ని సమస్యలు తక్షణమే పరిష్కరించారు. మరికొన్ని సమస్యల పరిష్కారానికి కాల పరిమితి నిర్ణయించి ఆలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డుపైనే ప్రజాదర్బార్ నిర్వహించి తమ సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఓ బాలిక మిస్సింగ్ కేసులో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా రంగంలోకి దిగారు. విజయవాడలో చదువుకుంటున్న తన కుమార్తె మైనర్ అని ఆమెను ప్రేమ పేరిట ట్రాప్ చేసి కిడ్నాప్ చేశారని, గత తొమ్మిది నెలలుగా ఆమె జాడ తెలియడం లేదని భీమవరం నుంచి వచ్చిన శివకుమారి అనే బాధితురాలు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముందు కన్నీటితో మొరపెట్టుకుంది. మాచవరం పోలీస్



స్టేషన్‌లో దీనిపై ఫిర్యాదు చేశామని, తమ కూతురు జాడ తెలిసినా పోలీసులు స్పందించడం లేదని వేదన చెందారు. జాడ తెలిశాక కూడా తమ బిడ్డను తమకు అప్పగించడం లేదని ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని పరిశీలించిన వెంటనే, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాచవరం సీఐకి ఫోన్ చేసి కేసు వివరాలు తెలుసుకున్నారు. దీనిపై చర్యలకు ఆదేశించారు. పార్టీ నాయకులను, బాధితులను పార్టీ ఆఫీస్ వాహనంలోనే మాచవరం పోలీస్ స్టేషన్‌కు పంపించారు.





# ఇది ప్రజా పాలననా.. రాక్షస పాలననా..?

- ఆదిమజాతి చెంచు ఆడబిడ్డ పై పాశవిక దాడిపై తీవ్రంగా ఖండిస్తున్నాం
- బాధితురాలు కాట్రాజు ఈశ్వరమ్మకు మెరుగైన వైద్యం అందించాలి
- తక్షణమే ఈ కేసులు సుమోటగా తీసుకోవాలి అంటూ డిమాండ్
- అమాయకులైన చెంచు బిడ్డలపై దాడులు అమానుషం
- తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి ఇలాంటి ఘటనలు మరోమారు పునరావృతం కాకుండా చూసుకోవాలి
- టిఆర్ఎస్ నుండి బాధితురాలికి రూ.1లక్ష 25వేలు అందజేసిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు
- బాధితురాలికి అండగా నిలిచిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్, జూన్ 22:

ఈ రాష్ట్రంలో ప్రజా పాలననా.. లేకుంటే రాక్షస పాలన కొనసాగుతుందా అన్న విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన అస్తవ్యస్తంగా ఉందని బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, గువ్వల బాలరాజు, విష్ణువర్ధన్ రెడ్డి లు హాజరై ఆదివాసి గిరిజన బిడ్డ మహిళపై పాశవిక దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని వారు మండిపడ్డారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం మొలచింతలపల్లి పాసవిక ఘటనలో గాయపడిన కాట్రాజు ఈశ్వరమ్మను పరామర్శించడానికి టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు జిల్లా కేంద్రంలో చికిత్స పొందుతున్న ఈశ్వరమ్మను పరామర్శించడానికి తరలివచ్చారు. ఈశ్వరమ్మను పరామర్శించిన తధానంతరం విలేకరుల సమావేశంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.... అమాయకులైన చెంచులు రోజురోజుకు అంతరించిపోతున్న తరుణంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం దుర్మార్గమైన పనన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని గాయాలపాలు అయిన ఈశ్వరమ్మ కు మెరుగైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఘటన జరిగి ఏడు రోజులు కావస్తున్న ఇప్పటికి ఎవరిపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటుగా ఉందని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈశ్వరమ్మ ఘటన వీడియో చూసి భావోద్వేగాలకు లోనయ్యామని పత్రిక ముఖంగా తెలిపారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. తక్షణమే ఈ కేసును సుమోటోగా తీసుకొని నేరస్థులను కఠినంగా శిక్షించాలని ముక్తకంఠంతో ఆవేదన వెలిబుచ్చారు. అంతరించిపోతున్న చెంచు జాతిని కాపాడుతున్న బాధ్యత ప్రభుత్వం పైన ఎంతైనా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బాధితురాలిని పరామర్శించిన అనంతరం టిఆర్ఎస్ పార్టీ నుండి రూ. 1 లక్ష 25 వేల ఆర్థిక సాయం అందించారు. చెంచులంటే అమాయకులని, వారు ఆశా జీవులు కారని, ఆరోజు కడుపునింతే చాలు అన్నట్లుగా ఆదివాసి బిడ్డలు ఆశ లేకుండా కడుపు కోత నింపుకోవడానికి బ్రతుకుతున్నారని తెలిపారు. ఇట్టి విషయంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించి ఈశ్వరమ్మ కు అన్ని విధాలుగా న్యాయం చేసి బాధితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అగ్ర నేతలు, ఆదివాసి జిల్లా నేతలు నిమ్మల శ్రీనివాసులు తోపాటు పలువురు పాల్గొన్నారు.



## దాడికి గురైన ఈశ్వరమ్మకు జూపల్లి పరామర్శ

- సాయంగా 2లక్షలు అందిస్తామని ప్రకటన

నేటి ఫోకస్ న్యూస్, కొల్లాపూర్-జూన్22:

కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లిలో దాడికి గురైన చెంచు మహిళ ఈశ్వరమ్మను మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా దవాఖానలో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించిన మంత్రి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఆమెకు అండగా ఉంటుందని చెప్పారు. తక్షణ సహాయంగా రూ.2 లక్షలు, ప్రభుత్వం తరఫున కొంత భూమి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈశ్వరమ్మ పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పిస్తామని తెలిపారు. ఆమెను శారీరకంగా, మానసికంగా హింసించిన వారికి చట్టపరంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏం జరిగిందంటే.. ఈశ్వరమ్మ, భర్త ఈదన్న తమ వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన వెంకటేశ్ అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చారు. ఆ భూమిలో వెంకటేశ్ ఫిల్టర్ ఇసుక తయారీ కేంద్రం పెట్టుకోగ తన దగ్గరే ఈదన్న, బాధితురాలు ఈశ్వరమ్మ పని చేసేవారు. ఒక రోజు భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో ఈశ్వరమ్మ తన పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో ఈశ్వరమ్మ పనికి రావట్లేదని యజమాని వెంకటేష్.. ఈశ్వరమ్మను పుట్టింటి నుండి తీసుకొచ్చి తన దగ్గరే గదిలో బంధించి పాశవికంగా దాడి చేశాడు. ఈశ్వరమ్మను మర్మంగాలపై కారం చల్లి, డీజిల్ పోసి నిప్పంటించి, కర్రలతో తీవ్రంగా కొట్టడంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఈశ్వరమ్మను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## యూజీసీ నెట్ పరీక్షపత్రం లీక్

- పాత్ర ఉన్న ఛానళ్లపై టెలిగ్రామ్ చర్యలు

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-జూన్22:

నీట్ పేపర్ లీక్ వ్యవహారం, అదే సమయంలో యూజీసీ నెట్ పరీక్ష రద్దు కావడం వంటి పరిణామాలు దేశంలో కలకలం సృష్టిస్తున్నాయి. ఆ పరీక్ష మంగళవారం జరగ్గా.. దానికి రెండు రోజుల ముందే పరీక్షా పత్రం లీక్ అయిందని, ఆ వెంటనే ఎన్‌క్రిప్టెడ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో అమ్మకానికి ఉంచారని సీబీఐ ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. దీనిపై ఓ సోషల్ మీడియా ప్లాట్‌ఫామైన టెలిగ్రాం స్పందించింది. పేపర్ లీక్‌తో ప్రమేయం ఉన్న ఛానెళ్లపై చర్యలు తీసుకున్నట్లు జాతీయమీడియాకు వెల్లడించింది. పరీక్ష పత్రాలకు సంబంధించి అనధికారిక సమాచారాన్ని వ్యాప్తి చేసిన ఛానెళ్లను బ్లాక్ చేసినట్లు టెలిగ్రాం వెల్లడించింది. దేశ చట్టాలకు లోబడి, దర్యాప్తునకు సహకరిస్తున్నామని తెలిపింది. లీకేజీ వ్యవహారంలో ఈ సోషల్ మీడియా సంస్థపైనా విమర్శలు రావడంతో ఈ స్పందన వచ్చింది. దానిలో లీక్ అయిన పేపర్ అసలు పత్రంతో సరిపోలిందని ఇప్పటికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. యూజీసీ నెట్ అవకతవకలపై సీబీఐ దర్యాప్తు చేస్తోన్న సంగతి తెలిసిందే. త్వరలో నెట్ పరీక్ష కొత్త తేదీని ప్రకటిస్తామని తెలిపింది. యూజీసీ నెట్ పరీక్షకు దాదాపు 11 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌నకు అర్హత సాధించడానికి, పీహెచ్‌డీల్లో ప్రవేశాలకు, విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకాలకు అర్హత సాధించడానికి ఈ పరీక్షను కేంద్రం నిర్వహిస్తోంది.

## నీట్ పరీక్ష రద్దు చేయండి

- కిషన్ రెడ్డి ఇంటిముందు విద్యార్థి సంఘాల ఆందోళన

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూన్22:

నీట్ పరీక్ష రద్దు చేయాలంటూ హైదరాబాద్ కాచిగూడలోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇంటి ఎదుట విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి ఇంటిని విద్యార్థిసంఘాల నేతలు ముట్టడించారు. జాతీయస్థాయి వైద్యవిద్య ప్రవేశపరీక్షలో అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ.. నీట్ ఛైర్మన్ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఆందోళన చేస్తున్న బల్మూరి వెంకట్ సహా విద్యార్థిసంఘాల నాయకులను నల్లకుంట ఠాణాకు తరలించారు. ఇప్పటికైనా కేందప్రభుత్వం తక్షణం స్పందించి నీట్‌పై దిద్దుబాటు చర్యలు చేపట్టాలని బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు.

## స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడు ఎన్నిక

- స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టిన సిఎం, డిప్యూటి సిఎం..

నేటి ఫోకస్ న్యూస్, అమరావతి-జూన్22:



నవ్యాంధ్రప్రదేశ్ 3వ శాసనసభా సభాపతిగా చింతకాయల అయ్యన్న పాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయ్యన్న పేరును ప్రొటెం స్పీకర్ బుచ్చయ్య చౌదరి ప్రకటించారు. నూతన స్పీకర్‌గా అయ్యన్న బాధ్యతలు స్వీకరించారు. ఆయనను ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ పక్షనేతలు సత్యకుమార్ గౌరవప్రదంగా సభాపతి స్థానంలో కూర్చోబెట్టారు. ఈ కార్యక్రమానికి వైసీపీ అధినేత జగన్ దూరంగా ఉన్నారు. అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా అయ్యన్నపాత్రుడు ఎన్నికయ్యారు. ఆయనకు నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయ అనుభవం ఉంది. 1983లో తెలుగుదేశం ఆవిర్భావంతో రాజకీయాల్లోకి అయ్యన్నపాత్రుడు ప్రవేశించారు. అప్పటి నుంచి పార్టీకి అన్ని విధాలుగా అండగా నిలిచారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా అయ్యన్నపాత్రుడు విజయం సాధించారు. పట్టభద్రుడైన అయ్యన్నపాత్రుడు ఇప్పటి వరకూ అయిదు సార్లు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. సాంకేతిక విద్య, క్రీడా, రహదారులు భవనాలు, అటవీ, పంచాయతీ రాజ్ వంటి కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తించారు. 1983 నుంచి ఇప్పటివరకూ 10 సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో, 2 సార్లు పార్లమెంట్ ఎన్నికల్లో అయ్యన్న పాత్రుడు పోటీ చేశారు.




## మోజర్ల ఉద్యాన కళాశాలలో డిప్లమా దరఖాస్తులకు ఆహ్వానం

- ఉద్యాన కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పిడిగం సైదయ్య

పెద్దమందడి, నేటి ఫోకస్ న్యూస్:

మోజర్ల ఉద్యాన కళాశాలలో రెండేళ్ల డిప్లమా కోర్సు చదివేందుకు విద్యార్థులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పిడిగం సైదయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మోజర్ల ఉద్యాన కళాశాల ప్రాంగణంలో కొల్లాపూర్ ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల కొనసాగుతోందని అందుకు అనుగుణంగా ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు చక్కటి బోధనతో పాటు వసతి, ప్రయోగశాలలు, తోటల విస్తీర్ణం వంటి సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యాన డిప్లమా చేయాలనుకునే విద్యార్థులు పదవ తరగతి పాస్ అయ్యి ఉండాలని లేదంటే ఇంటర్ ఫెయిల్ అయినవారు అర్హులన్నారు. రెండేళ్ల డిప్లమా కోర్సు చదివిన విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని సూచించారు. అడ్మిషన్ కావాలనుకున్నవారు 9652456779 లేదా 833981354 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

కార్తికేయ నగర్ వీధి నెంబర్ 9 మరియు 10 లలో 40 లక్షల రూపాయల వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణం పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అదేవిధంగా కార్తికేయ నగర్ లో మిగిలిన రోడ్లన్నీ తొందర్లోనే మంజూరు చేయించి రోడ్లు వేస్తామని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ రూప, అసిస్టెంట్ ఇంజనీర్ లింగారావు,బారాస నాయకులు సాయి జన్ శేఖర్ , మేడల మల్లికార్జున్ గౌడ్, మేకల ముత్యంరెడ్డి, విఠల్ యాదవ్, వేముల మారయ్య, టేకి రాజశేఖర్, భూపాల్ రెడ్డి ,సీతకూరి అశోక్, లద్ధ భాను ప్రసాద్, కట్ట బుచ్చన్న గౌడ్, బొట్టు యాదగిరి, కార్తికేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 85వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- నేటి యువతరం నేతాజీ బాటలో నడవాలి
- గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి
- యువతని ప్రధానంగా సమ సమాజం వైపు నడిపించాలి
- పరంగిరాము నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి



మిర్యాలగూడ, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 22:

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 85వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి. పరంగిరాము పాల్గొని మాట్లాడుతూ భారతదేశం యొక్క స్వాతంత్ర ఉద్యమంలో మరియు భారతదేశ మౌలిక ఆర్థిక అభివృద్ధి అంశాలను ప్రతిపాదికన తీసుకొని ఒక మహత్తర కార్యరూపం దాల్చే సందర్భంలో సొంతంగా మిలిటరీ వ్యవస్థ నిర్వహించి దానికి ఆజాద్ హింద్ అని నామకరణం చేసి పెద్ద ఎత్తున ప్రతి ఒక్క కుటుంబం నుండి "మీరు రక్తాన్ని నాకు ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను అందిస్తా" అని చెప్పినటువంటి మహానుభావుడు నేతాజీ వారి యొక్క ఉద్యమ పోరాటం ఉధృత్తిని చూసి నాటి బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశానికి స్వాతంత్రం ప్రతిపాదించిన అనంతరం ఆయన భారతదేశ ప్రజల యొక్క సౌలభ్యం కోసం ఉద్యమాలు చేస్తున్న అనివార్య కారణాలవల్ల ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ స్థాపించడం జరిగింది.

అనంతరం పార్టీ యొక్క కార్యకలాపాలను విధివిధానాలను ప్రజల శ్రేయస్సు కొరకే ఉపయోగపడే విధంగా తీర్చిదిద్ది నేటికీ ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన యొక్క ఆశయ సాధనాల కోసం నేతాజీ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకొని వెళుతూ ఎంతోమందికి ఆదర్శం మన రియల్ హీరో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ ఏ.ఐ.యఫ్.బి పార్టీని స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఆయన ఆశయ సాధన కోసమే ముందుకు పోరాడుతున్నటువంటి సందర్భంలో ప్రతి ఒక్కరు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ని ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందుకి కొనసాగాలని అవినీతి రహిత సమాజం కోసం చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని ఆయన యువతకురానికి పిలుపునివ్వడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్. ఎండి. జలీల్, ఎస్.శ్రీనివాస్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చెన్నబోయిన నర్సమ్మ, మండల కన్వీనర్ టింగికారి పద్మ, మంజుల, త్రివేణి, సైదమ్మ, నాగమణి, మరియు పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాసరావు, ఉదయ్ కుమార్, ఆదినారాయణ, యువజన విభాగం నాయకులు కూరపాటి మహేష్, ప్రసాద్, కిషన్ లాల్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు. ఎం.డి నసీర్, సమీర్, అక్రం, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థులకు 50శాతం ఫీజు రాయితీ కల్పించాలి

- సిద్ధం రాజు పట్టణ బీ.సీ సంఘం అధ్యక్షుడు

మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 22 :

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలో చదివే బీ.సీ విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి. స్థానిక బీ.సీ కార్యాలయంలో ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్న పట్టణ అధ్యక్షుడు సిద్ధం రాజు. తెలంగాణ రాష్ట్రంలో పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా లక్షల రూపాయలు దోచుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. యల్.కే.జీ విద్యార్థుల కే కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో 40,000 రూపాయల వరకు ఫీజు వసూలు చేస్తున్నారు. విద్యాశాఖ అధికారులు మాత్రం ప్రైవేటు పాఠశాల యాజమాన్యం పక్షాన వత్తాసు పలకడం విద్యార్థుల తల్లిదండ్రులకు శాపంగా మారిందని ఆరోపించారు. ప్రభుత్వం పేద విద్యార్థుల పక్షాన ఆలోచన ప్రతి ప్రైవేటు పాఠశాలలో చదివే బి.సి విద్యార్థులకు 50శాతం ఫీజు రాయితీ కల్పించే విద్యార్థుల ప్రక్షాన ప్రభుత్వ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. క్రమంలో బీ.సీ పట్టణ విద్యార్థి నాయకులు నక్క అశోక్, శేఖర్, రమేష్, వెంకటేష్, బంటు లోకేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



నేటి ఫోకస్ న్యూస్
ఆదివారం 23, జూన్ 2024



## వేల్పుల రాజు పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర జూన్ 22:

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్‌లో ఆదరణ సేవ ఫౌండేషన్‌లో వేల్పుల రాజు పుట్టినరోజు సందర్భంగా శనివారం నాడు వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణిభోజనం అందజేసిన రాజు కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు రాజుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సంధ్య సాయి మధు పాల్గొన్నారు.

- మధిర రెస్క్యూ టీం.
- ఆదరణ సేవ ఫౌండేషన్
- 9963115303 నిస్సి



## అంగన్వాడి ట్రైనింగ్ నిర్వాణ ముగింపు కార్యక్రమం

- హాజరైన ఎంపీడీవో బాలచంద్ర సృజన్

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జూన్ 22:

అంగన్వాడి ట్రైన్ నిర్వహణ మొదటి బ్యాచ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో బాలచంద్ర సృజన్ హాజరయ్యారు. శనివారం అంగన్వాడి సెంటర్లో ఈ విధంగా విధి విధానాలు నిర్వహించుకోవాలన్న దానిపై పట్టణంలోని ఆశ వర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంగన్వాడీ సెంటర్లలో ఫ్రీ స్కూల్స్ కార్యక్రమాలు చాలా చక్కగా నడపాలని అదేవిధంగా అంగన్వాడి సెంటర్‌లో టాయిలెట్స్ ను ఉపయోగించే విధంగా చూడాలన్నారు. గత రెండు రోజులుగా ట్రైనింగ్ క్లాసులను ఇవ్వడం జరిగిందని సిడిపివో దమయంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ కమల, సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొనడం జరిగింది.



## జలదాతకు అభినందనలు

- బస్సు ప్రయాణికులకు 70 రోజులపాటు రోజుకు 500 లీటర్ల చల్లని శుద్ధి చేసిన నీటిని అందించిన ఆర్కే ఫౌండేషన్

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర జూన్ 22:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మధిర ప్రాంగణంలో ప్రయాణికులకు ఒక్క రోజుకు 500 లీటర్ల చొప్పున 70 రోజులు పాటు మినరల్ వాటర్ తో చలివేంద్రం ఏర్పాటు చేసి ఎంతోమంది దాహార్తి తీర్చిన ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం వారిని మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీ శంకర్ రావు మరియు ఎం.ఆర్.సి.రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధిర డిపో మేనేజర్ మాట్లాడుతూ మధిర పట్టణ ప్రజలకు 70 రోజులపాటు రోజుకు 500 లీటర్ల చల్లని మినరల్ వాటర్ ను అందించి ప్రజల దాహార్తి తీర్చిన ఆర్కే ఫౌండేషన్ వారిని అదేవిధంగా వారికి సహకరించిన దాతలు శ్రీమతి బొల్లెద్దు సంధ్య, శ్రీమతి అరుణకుమారి, కోన కలెక్షన్స్ అధినేత కోన ఈశ్వర్ , మరియు వాసవి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ మల్లికార్జున్ కి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మధిర డిపో మేనేజర్ శ్రీ శంకర్రావు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన దాతలకు డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇంతటి మహోన్నత కార్యక్రమానికి సహకరించిన మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీ శంకర్రావు ని ఘనంగా సన్మానించారు.

## జిల్లా ప్రజా పరిషత్ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు

నేటి ఫోకస్ న్యూస్ నల్గొండ బ్యూరో జూన్ 22

శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. జిల్లా ప్రజా పరిషత్ వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రాబోయే ఆగష్టు 15న రైతు ఋణ మాఫీ చేయబోతోంది కావున అధికారులు ప్రతిఒక్క రైతుకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎందుకు అంటే కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అనే విధంగా పనిచేయాలని గత ఏడాది పంటలు నీటి కొరత వలన రైతులు తీవ్ర నష్టపోయారని రానున్న రోజుల్లో వర్షాలు కూడా బాగా పడి నీటి కొరత కూడా తీరబోతుందని కానీ వర్షాకాలంలో ముఖ్యంగ రైతులకు కరెంటు కోత లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా మనం చర్యలు తీసుకోవాలని ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అల్లుబెల్లి నర్సిరెడ్డి జిల్లా నాయకులు, జిల్లా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.





## గత పాలకుల నిర్లక్ష్యం వల్లే కమ్యూనిటీ హాల్

# డంపింగ్ యార్డ్‌గా మారింది

- ప్రజలకు ప్రమాదకరంగా మారిన డంపింగ్ యార్డ్‌ను మార్చాలి
- రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే శ్రీ గణేష్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్

కంటోన్మెంట్ జూన్ 22:

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని తిరుమలగిరి లో మహాత్మా గాంధీ కమ్యూనిటీ హాల్ లో ఉన్న డంపింగ్ యార్డ్ ను స్థానిక నాయకులు, నాగినేని సరిత, మైకేల్, మురళి, స్థానిక నాయకులతో కలిసి, ఎమ్మెల్యే శ్రీ గణేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండే కమ్యూనిటీ హాల్ ప్రజలకు శుభకార్యాలు జరుపుకునేందుకు వీలుగా ఉండేదని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన కమ్యూనిటీ హాల్ ని డంపింగ్ యార్డ్ గా మార్చడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ సమస్యను ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి వార్డు ప్రజలకి సౌకర్యవంతమైన అందరికీ అందుబాటులో ఉండే మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ని తీసుకొస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ డంపింగ్ యార్డ్ ఉండడం వల్ల చుట్టుపక్కల ఉన్న బస్తీ మరియు కాలనీవాసులకి ఇబ్బందికరంగా మారిందని అనారోగ్యాలకు గురి కావడం చాలా సందర్భాలు ఉన్నాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మైఖేల్, శాంసన్ రాజు, రైమాండ్, మేరీ, మురళి, అబ్రహం, ఆంటోనీ, భవాని, రాకేష్, బల్వంత్ రెడ్డి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## చిల్కానగర్ పోలీస్ అవుట్ పోస్ట్‌కు సిబ్బందిని ఏర్పాటు చేయాలి

- చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

నేటి ఫోకస్ న్యూస్, చిలుక నగర్:

డివిజన్లోని చిలుక నగర్ చౌరస్తాలో ఉన్న పోలీస్ అవుట్ పోస్టుకు ప్రతి రోజు ఇద్దరు కానిస్టేబుల్ లు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతూ చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ ఏసిపి చక్రపాణి మరియు సీఐ ఎలక్షన్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఏసిపి చక్రపాణి గారు వెంటనే స్పందిస్తూ సీఐ ఎలక్షన్ రెడ్డి కి ప్రతిరోజు ఇద్దరు కానిస్టేబుల్ ఉండే విధంగా మరియు సెక్టర్ ఎస్సై నెహ్రూ పొద్దున సాయంత్రం మొబైల్ పెట్రోల్ వెహికల్ తో పాటు తాను కూడా పర్యవేక్షించే విధంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా ఉప్పల్ ట్రాఫిక్ సిఐ వెంకట్ రెడ్డి కి చిల్కానగర్ చౌరస్తాలో మరియు సర్వే ఆఫ్ ఇండియా పిస్తా హౌస్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుందని అదనంగా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసి పొద్దున సాయంత్రం ట్రాఫిక్ జామ్ కాకుండా ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ట్రాఫిక్ సిఐ వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్ జామ్ కాకుండా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్, సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్, రామాంజనేయులు, జేమ్స్ రాజు, నాగయ్య, పీటర్ పాల్ , రవీందర్ గౌడ్, బాలేందర్ ,నర్సింగ్ నేత, బాలు శ్యామ్ పాల్గొన్నారు.

## సేవా తత్పరుడు ఎన్‌విఎన్ బ్రహ్మచారికి దక్కిన సేవారత్న నేషనల్ అవార్డు 2024



మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 22:

20సంవత్సరాలుగా ఎలక్ట్రిషన్ వృత్తినే నమ్ముకుంటూ ఆపద అంటే అర నిమిషం కూడా లేట్ చేయకుండా వచ్చే వ్యక్తి తనదైన ముద్రను వేసుకుంటూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఎలక్ట్రిషన్ వృత్తి లో ఉంటూ అందరినీ తన అన్నదమ్ముల్ల తోటి స్నేహితుల భావించి 20సంవత్సరాల నుండి ఎనలేని సేవలు చేస్తూ "సేవే తన మార్గంగా సేవే తన ఊపిరి" గా భావించే మనసున్న వ్యక్తి నారాబత్తుల వెంకట నాగ బ్రహ్మచారికి తను చేసిన సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కమ్యూనిటీ ఆఫ్ ఇండియా వారు సేవ రత్న నేషనల్ అవార్డ్స్ 2024 అవార్డును ఈనెల 25న సుందరయ్య విజ్ఞాన కేంద్రం లింగంపల్లి హైదరాబాదులో జరగబోయే సేవారత్న నేషనల్ అవార్డు 2024లో అవార్డు కు ఎంపికయ్యారు. 2014సంవత్సరంలో మిర్యాలగూడ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ యూనియన్ స్థాపించి తన ఎలక్ట్రికల్ కుటుంబ సభ్యులు 1500 మందికి లేబర్ కార్డులను అందజేసిన వ్యక్తి, అదేవిధంగా లేబర్ కార్డు ద్వారా 200కుటుంబాలకు లబ్ధి చేకూరేలా చేయటం కాలు, చేయి విరిగి, షార్ట్ సర్క్యూట్ తో ఇబ్బంది పడుతున్న తన ఎలక్ట్రికల్ మిత్రులందరికి తన వంతు సహాయ సహకారాలు చేయటం కరోణ విపత్కర పరిస్థితుల్లో తన ఎలక్ట్రికల్ యూనియన్ మిత్రులందరికీ నిత్యవసర సరుకులను పంపిణీ చేసిన మహోన్నతమైన వ్యక్తి. 150మంది ఆడ పిల్లలకు తన వివాహ సమయంలో తన యూనియన్ ద్వారా పేద ఇంటి ఆడపిల్లలకు తన వంతు సహకారాలు చేయటం బ్లడ్ బ్యాంకులు ఏర్పాటు చేయటం తన ప్రవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ యూనియన్ తరపున సేవ చేయడమే మార్గంగా ఎంచుకున్న బ్రహ్మాచారి తనదైన శైలిలో ఎంతోమందికి చేయూతగా నిలుస్తూ ఎందరో మన్నలను పొందిన మహోన్నతమైన వ్యక్తికి సేవ రత్న నేషనల్ అవార్డు 2024 అందటం చాలా సంతోషకరంగా ఉందని యూనియన్ సభ్యులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ముందు ఇంకా ఎన్నో చేసి ఇలాంటి అవార్డులను ఎన్నో అందుకోవాలని తన యూనియన్ తరపున అందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## టిడిపి నాయకులు భాగం భాగేశ్వరరావుకు నివాళి

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జూన్ 22:

బోనకల్ మండల పరిధిలోని గోవిందపురం (ఏ) గ్రామానికి చెందిన టిడిపి జిల్లా నాయకులు భాగం రమేష్ తండ్రి టిడిపి సీనియర్ నాయకులు భాగం భాగేశ్వరరావు ఇటీవల మృతి చెందగా శనివారం దశదిన కర్మ సందర్భంగా వారి చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి వెంట నివాళులర్పించిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ,తెదేపా నాయకులు గద్దం రమేష్, నందమూరి సత్యనారాయణ, తూము పురుషోత్తరావు,సండ్ర ప్రసాద్ మామిళ్ల నరసింహారావు,పారా వెంకటేశ్వర రావు, మండే పూడి గోర్కె, మండేపూడి మోహన్ రావు, ఏసు పోగు నాగేశ్వరరావు పాటి బండ్ల సుబ్బారావు, సాదినేని కొండల రావు, కంచర్ల చిన్నప్ప ఉన్నారు.





## నీట్ లీకేజీ పై సుప్రీంకోర్టు జడ్జితో

# విచారణ జరిపించాలి

- బాధ్యులను కఠినంగా శిక్షించాలి
- పేపర్ లీకేజ్ పై ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత వహించి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి
- డివైఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ, ఎస్ఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్..

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ జున్ 22: నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని ప్రెస్ క్లబ్ లో విద్యార్థి సంఘాల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ సైదులు ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి మహేష్ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితుల పైన కఠినమైనటి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని ఆయన అన్నారు దేశ భవిష్యత్తుతో మోడీ చలగాటమాలడం సరికాదన్నారు దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే విద్యార్థుల పరీక్షలలో పద్ధతులు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు బిజెపి అధికారంలో ఉన్నంటి రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతావని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పరీక్ష కన్నా ముందే పేపర్ల లీకేజ్ అవుతుంటే ఆట బొమ్మలాడుతున్నట్లుగా వ్యవహరించే తీరు సరైన పద్ధతి కాదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు దేశంలో మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసి మాయల పకీరు మాటలు చెప్పుతూ పూట గడపాలని చూస్తా ఉండడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మధు ఎన్ఎస్‌యుఐ టౌన్ అధ్యక్షుడు లడ్డు యాదవ్ ఎస్ఎఫ్ఐ నాయకులు నరేష్ రవి ఎంఎస్ఎఫ్ నాయకులు నవీన్ రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కిసాన్ కాంగ్రెస్ పాలాభిషేకం

మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 22 :

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నందు సీ.ఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా చిత్రపటానికి కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏక కాలంలో 2లక్షల రూపాయలు రుణమాఫీని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ 31వేల కోట్ల రూపాయలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించడం అర్శించదగ్గ విషయం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా మాట తప్పకుండా అమలు చేస్తా ఉంది. రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాలకు రైతులకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల శ్రేయస్సు కోరే పార్టీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో రైతులందరూ బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సలీం, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు ఆరిఫ్, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, సీనియర్ నాయకులు ఆవుల బక్క రెడ్డి , పోలగానే వెంకటేష్ గౌడ్, జెట్టి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, ఐ.యన్..టి.యూ.సీ అధ్యక్షులు చాంద్ పాషా, పోలిశెట్టి అజయ్, పానుగోతు మల్సూర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.